శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమం



నెల్లూరు అర్బన్, మే 27, ప్రభాతవార్త పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ కౌంటింగ్ సిబ్బందికి చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పై కౌటింగ్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని ఆయన చెప్పారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో సుమారు 24 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు. ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల కౌంటింగ్‌ను నిర్వహించడానికి 16 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల కౌంటింగ్ నిర్వహించడానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి టేబుల్‌కు ఇద్దరు కౌంటింగ్ సూపర్వైజర్‌ను ఒక అసిస్టెంట్‌ను, ఒక మైక్రో పరిశీలకులను నియ మించామన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్‌ను నిర్వహించాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, నోడల్ ఆఫీసర్లు శ్రీనివాస్,టి బాపిరెడ్డి, షాలోమ్ రాజు, రామారావు కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సోమిరెడ్డి పై కేసు నమోదు



**పొదలకూరు, మే 28, ప్రభాతవార్త** ఎన్నికల ప్రచారంలో సర్వేపల్లి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహిళలకు నేరుగా నగదు పంపిణి చేసిన విషయంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఎన్నికల ప్రచారం సమ యంలో పొదలకూరు మండలంలో చెర్లోపల్లి గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేరుగా నగదు పంపిణీ చేసిన విషయం అప్పట్లో సోషల్ మీడియాలో విపరీ తంగా వైరల్ అయ్యింది. జరిగిన విషయాన్ని మంత్రి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఆదారాలతో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మళ్ళీ మళ్ళీ కాకాణి నిలదీయడంతో ఈ విషయంపై విచారణ చేపడుతున్నామని అధికారులు నాంచుడు ధోరణి అవలంభించారని అప్పట్లో వైసిపి నాయకులు ఎన్నికల సంఘం అధికారుల పని తీరును దుయ్యబట్టారు. ఈ సంఘటనకు సంబంధించి టిడిపి అభ్యర్ధి సోమిరెడ్డి మానవతా దృక్పధంతో తాను గిరిజనులకు నగదు సాయం చేసానని ఇది పరిగణలోకి తీసుకునే విషయం కాదని ఆయన పోస్ట్ చేసారు. పక్కాగా నగదు నోట్లు పంపిణీ చేస్తున్నా ఆధారాలు చూపించి చర్యలు చేపట్టాలని కాకాణి అధికారులపై మండిపడ్డారు. జిల్లా అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు. దీంతో ఎట్టకేలకు ఎన్నికల అధికార యంత్రాంగంలో స్పందన వచ్చింది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందిగా సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన ఓబులేసు పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదైంది. సోమిరెడ్డిపై ఐపిసి 173 – ఈ, ఆర్‌టి యాక్ట్ 123/–1 సెక్షన్స్ కింద పోలీసులు సోమిరెడ్డిపై కేసును నమోదు చేసారు.

## గూడ్సు వ్యాగిన్‌లో మంటలు

**బిట్రగుంట, మే 28 ప్రభాతవార్త**విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కృష్ణపట్నం నుండి విజయవాడ వైపు వెళ్లే గూడ్సు రైలు బిట్రగుంటలో నిలిచివుండగా మంగళవారం బొగ్గు వ్యాగిన్‌లో పొగలు కమ్మి మంటలు రావడంతో రైల్వే అధికారులు గమనించి కావలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ సహాయంతో మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

## గీత దాటితే కఠిన చర్యలు

### అల్లర్లకు పాల్పడితే షీట్లు ఓపెన్ చేస్తాం

**నెల్లూరు క్రైం, మే 28, ప్రభాతవార్త** నెల్లూరు నగర డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ ప్రక్రియ మొదలు కాబోతున్నందున కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అలాగే నెల్లూరఉ జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరి నారాయణ, జిల్లా ఎస్పి ఆరిఫ్ ఆఫీజు సూచనలు చేశామని ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ రోజున గెలిచిన అభ్యర్ధులు ఎవరో కూడా ర్యాలీలు చేయడం బాణాసంచా కాల్చడం సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడం నిషేధమని ఓడినా కూడా స్పోర్టివ్‌గా తీసుకుని ప్రశాంత వాతావరణంలోనే ఉండాలని జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని అలాగే 30 యాక్ట్ కూడా అమలులో ఉన్నందున ప్రజలు దీన్ని దృష్టిలో పెట్టుకుని చట్టాలకు లోబడి మసులుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే రౌడీ షీటర్లను అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న కొందరిని బైండోవర్ చేశామని నిత్యం పోలీస్ పికెటింగ్ కొనసాగుతుందని కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బలగాలను మోహరించామని వివరించారు.

## వైభవంగా జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అంకురార్పణ



**బుచ్చి మే 28 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయింత్రం అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు కి చెందిన కొండా మల్లికార్జునరెడ్డి, లక్ష్మీదంపతులు ,వెంకట్‌రామ్,వైష్ణవి లు ఉభయకర్తలుగా వ్యవహారించారు. మొదట గణపతి పూజ,స్వస్తిపుణ్యాహవచనం, త్రిశూలేశ్వరపూజ, రక్షా బందనపూజ,ఆచార్యది బుత్విగ్వరుణం, దీక్షా స్వీకారం, యమున పూజ, మృత్సంగ్ర హణం,నవ పాల కలయందు చతుర్దశౌషదిస్దాపన ( అగ్ని ప్రతిష్ట), దేవీదేవత నవగ్రహ అష్టదిక్పాలక కలశస్దాపన,దీక్షాహోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్దా దేవాదాయ శాఖాధికారి జంజనం శ్రీనివాస్, దేవస్దాన సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి విరుపార్శుల గిరికృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గోన్నారు.

## ఆన్‌లైన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయింపు




నెల్లూరు అర్బన్, మే 28, ప్రభాతవార్త 2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఆన్ లైన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయిస్తూ మొదట విడత కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అన్ని నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సమక్షంలో ఆన్‌లైన్‌లో కౌంటింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి మొదటి విడత రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఎన్ఐసి జిల్లా సమాచార అధికారి సురేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాంత సేవ ముగిసిన బ్రహ్మోత్సవాలు



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూ జలను చేపట్టారు. మంగళవారం స్వా మివారు ఏకాంత సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్ర`మానికి ఉభయ కర్తలుగా మొగిలి ఆదెమ్మ నిర్థిష్ట ధర్మాదాయం నుండి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, భక్తులు ఉన్నారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు**
**జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాట్లు**
**రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి**
**కౌంటింగ్ రోజున జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్, మే 28, ప్రభాతవవార్త** జిల్లాలో జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వంసిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్పి ఆరిఫ్ హఫీజ్ సంయుక్తంగా కౌంటింగ్ ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీలో జూన్ 4న ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 763894 పురుషులు ఓట్లు, 784219 మహిళల ఓట్లు, ఇతరుల ఓట్లు 50 మొత్తం 1548183 ఓట్లు పోలయ్యాయని కలెక్టరు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సర్వీసు ఓట్లు 24223, హోం ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాల పై బడిన వృద్ధుల ఓట్లు 870, వికలాంగుల ఓట్లు 753 మొత్తం 25846 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదుకాగా, నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి 23967 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్లు కలెక్టర్ వివరించారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఫలితాలు 20 రౌండ్లలో, కావలి ఫలితాలు 23 రౌండ్లు, ఆత్మకూరు ఫలితాలు 20 రౌండ్లలో, కోవూరు ఫలితాలు 24 రౌండ్లు, నెల్లూరు సిటీ ఫలితాలు 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ ఫలితాలు 21 రౌండ్లు, ఉదయగిరి ఫలితాలు 24 రౌండ్లు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాలు 21 రౌండ్లలో వెల్లడికానున్నట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, 4 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 2 టేబుళ్లు ఏర్పాటు చేయగా 3 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. అలాగే కావలికి 2 టేబుళ్లు, 4 రౌండ్లు, ఆత్మకూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, కోవూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరు సిటీకి 2 టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరు రూరల్‌కు 6 టేబుళ్లు 2 రౌండ్లు, ఉదయగిరికి 2 టేబుళ్లు 4 రౌండ్లు, సర్వేపల్లికి 2 టేబుళ్లు 2 రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు వెల్లడికానున్నట్లు కలెక్టర్ చెప్పారు. కౌంటింగ్ అబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**మీడియా కేంద్రం ఏర్పాటు...** ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడించేందుకు ప్రియదర్శిని కౌంటింగ్ కేంద్రం మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటి వరకు 70 మంది పాత్రికేయులకు మీడియా పాసును అందించామని, ప్రతి ఒక్కరూ తమ పాస్‌ను తప్పకుండా తీసుకురావాలని, పాస్ ఉన్న వారినే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేసారు. మీడియా పాసులు కలిగిన పాత్రికేయులకు మీడియా సెంటర్ వరకు సెల్ ఫోన్‌లకు అనుమతి ఉంటుందని, కౌంటింగ్ హాలు, స్ట్రాంగ్ రూంల వద్దకు సెల్‌ఫోన్లు పూర్తి నిషేధమన్నారు. మీడియా కేంద్రంలో వార్తలు వేగంగా పంపేందుకు కంప్యూటర్లు, ఇంటర్నేట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మీడియా వారు విడతల వారీగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లి తిరిగి మీడియా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, టీ, స్నాక్స్ వంటి భోజన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మీడియా కవరేజికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**– కౌంటింగ్ రోజున జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు...**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4వ తేదిన జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు కౌంటింగ్ కేంద్రం మూడంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఎటువంటి డ్రోన్లు ఎగరవేయకుండా కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్‌జోన్‌గా ప్రకటించినట్లు చెప్పారు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఇందుకు రాజకీయపార్టీలు సహకరించాలని ఎస్పి కోరారు. పోలింగ్ రోజున ఎటువంటి బందోబస్తు చర్యలు చేపట్టామో అదే తరహాలో కౌంటింగ్ రోజున కూడా స్టేట్, ఆర్మ్‌డ్, సిఆర్‌పిఎఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలు వరకు మాత్రమే పార్కింగ్‌కు అనుమతి వున్నట్లు చెప్పారు. అబ్జర్వర్లు, అభ్యర్ధులు, ఎలక్షన్ ఏజెంట్ల వాహనాలకు మాత్రం కౌంటింగ్ గేటు ముందు 100 మీటర్ల వరకు మాత్రం వాహనాలకు అనుమతి వుందని ఎస్పీ చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. సదారావు, సమాచారశాఖ ఇంజనీరు ఎ. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక కౌంటింగ్ నిర్వహణకు అందరూ సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్,మే 28,ప్రభాతవార్త:**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను పారధ ర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు,వారి యొక్క ఏజంట్ లు సహక రించాలని 117–నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ కోరారు.కేంద్ర ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిదులు,ఏజెంట్లతో కౌంటింగ్ నిర్వాహణపై సమా వేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8:00 గంటల నుంచి ప్రరంభమయ్యే కౌం టింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కిం పు చేపట్టనున్నామని తెలిపారు.అనంతరం 8:30 గంటల నుంచి ఈ.వి.ఎమ్.ల లెక్కింపు ప్రరంభమవు తుందన్నారు.పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారు లుగా శామ్యూల్,ప్రత్యూషలను ఎన్నికల సంఘం నియమించిందని తెలిపారు.రాజీకయ పార్టీల అభ్య ర్థులు తమ ఎజెంట్లకు,కౌంటింగ్ ప్రక్రయపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.అభ్యర్థులు నియమించుకున్న ఎజంట్ల వివరాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అందించి,117–రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి వారికి సంబంధించిన ఐ.డీ కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించా రు.కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాం గణంలో పార్కింగ్ వసతి కల్పించామని తెలి పారు.కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే వారందరికీ అన్ని వేళలా అవసరమైన అల్పాహారం,స్నా క్స్,భోజన వసతి ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేనందున,వాటి కోసం ప్రత్యేకంగా మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తు న్నామని వివరించారు.ఈ సందర్భంగా పార్టీల ప్రతి నిధులు అడిగిన వివిధ సందే హాలను ఆర్.ఓ నివృత్తి చేశారు.రాజకీయ పార్టీ అభ్యర్థు లు,ప్రతినిధు లు,ఏజెంట్లు,కౌంటింగ్ విభాగం సిబ్బంది అందరూ సమిష్టిగా సహరించుకొని కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆర్.ఓ ఆకాంక్షిం చారు.ఈ సమావేశంలో అభ్యర్థులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఏజెంట్లు,ఏ.ఆర్.ఓ లు శర్మద ,దేవీ కుమారీ,వెంకటేశ్వరరావు,వెంకట రమణ, శామ్యూల్,ప్రత్యూష,నాగేశ్వరరావు,స్వర్ణ,చక్రపాణి పాల్గొన్నారు.

# రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిన ఘనుడు ఎన్టీఆర్



**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త – వైద్యం** దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిన ఘనుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌లు కొనియాడారు. జూన్ 4వ తేది ఎన్టీఆర్ ఆశయాలను పూర్తి చేసే టిడిపి ప్రభుత్వం రానుంది. మంగళవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో నిర్వహించి మిఠాయిలు కేక్‌ను కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మహానుభావులు కారణ జన్మలు కాబట్టి ఆయన పుట్టిన రోజును శతాబ్ధం కాలం జరుపుకుంటున్నారని అన్నారు. తెలుగుజాతికి గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుజాతి ఉన్నన్ని రోజులు రాబోవు తరాలు కూడా ఆయన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. సినీ రంగంలోని కాక నిజ జీవితంలో కూడా ఎన్టీఆర్ హీరో అని ఎన్టీఆర్ లాంటి మరో వ్యక్తి రావటం అసంభవం అని అన్నారు. ఎన్టీఆర్ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించిన వ్యక్తి అని ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని అన్నారు. భారతదేశంలో సంక్షేమానికి పునాదులు వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని సంక్షేమంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేపట్టారని తెలిపారు. జూన్ 4వ తేది ఎన్టీఆర్ ఆశయాలను పూర్తిచేసే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రానుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పొంగూరు నారాయణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 101వ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఎలక్షన్ కోడ్ ఉండడం వల్ల జయంతి కార్యక్ర మాలను పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. సినీ రంగంలోనే కాకుండా, రాజకీయ రంగంలోనూ అనేక విప్లవాత్మక మార్పులు ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. అదే విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో సేవ చేశారన్నారు. భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ, నీడ ఉండాలన్నదే ఆయన ఆశయమన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే కార్యక్రమాలను ఆయన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాలను భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలవుతున్నాయన్నారు. అదే విధంగా విద్యార్థుల చదువుల కోసం రెసిడెన్షియల్ కాలేజీలను ప్రారంభించింది. లోకల్ బాడీ ఎలక్షన్‌లో రిజర్వేషన్ వంటి వాటిని తీసుకువచ్చింది ఎన్టీ రామారావు అని పేర్కొన్నారు. ఇలా ఆయన అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, వాటన్నింటిని గత 14 ఏళ్లుగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన యుగపురుషుడని, ప్రజాస్వామ్యాన్ని కూడా తీసుకువచ్చింది ఎన్టీఆరేనన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల గుండె చప్పుడు అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన దివ్య స్మృతికి ఇవే మా ఘన నివాళులు అన్నారు. దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు విషయంలో కానీ రిజర్వేషన్లలో అనేక మార్పులు తీసుకువచ్చిన మహానేత నందమూరి తారక రామారావు అని చెప్పారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆయన ఆశయ సాధనను కృషి చేస్తున్నటువంటి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. జూన్ 4 నూతన ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. తాళ్లపాక రమేష్ రెడ్డి మాట్లాడుతూ మా దైవం స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ఘనంగా జరుపుకొని ఆయనకి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని ఆయన స్థాపించిన కలకలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జూన్ 4న విడుదలయ్యే ఫలితాల్లో అన్న ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని రమేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేదలను ఆదుకున్న ఏకైక నాయకుడు ఎన్టీ రామారావు అని తెలిపారు. అదే కోవలో చంద్రబాబు నాయుడు పని చేసి తెలుగు దేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్ తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి పార్లవమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, తాళ్లపాక అనురాధ, మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెండి తెరపై రారాజుగా వెలిగిన నాయకుడు ఎన్టీఆర్, ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



**నెల్లూరు,మే 28,ప్రభాతవార్త :** వెండి తెరపై రారాజుగా వెలిగిన మహ నాయకుడు ఎన్టీఆర్‌ని తెలుగు జాతికి,తెలుగుదనానికి చిరునామగా నిలిచారని,ఇప్పటికి పేదల గుండెల్లో చిరగని ముద్ర ఎన్టీఆర్‌కు ఉందని వెంకటాచలం మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు.వెంకటాచలంలోని టిడిపి పార్టీ కార్యలయంలో మంగళవారం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా టిడిపి పార్టీ అద్వర్యంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అదేశాలు మేరకు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు.కేక్ కట్ చేసి ఎన్టీఆర్ జయంతి వేడుకులు నిర్వమించారు.అనంతరం రాజా యాదవ్ మాట్లడుతూ కీలో రెండు రూపాయలు బియ్య,ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిర స్ధాయిగా నిలిచారన్నారు. కులాలకు మాతాలకు రాజకీయాలకు అతీతంగా సేవా రంగములో సీని రంగములో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని నినాదముతో పని చేశారన్నారన్నారు. మహిళలకు 9 శాతం బీసీలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పటేల్ పట్వారి వ్యవస్ధలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు.ఈకార్యక్రములో తిరుపతి పార్లమెంట్ ఉపాద్యాక్షులు మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు,టిడిపి మండల ఉపాద్యాక్షులు చల్లా నాగార్జున్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి వల్లూరు రమేష్, వలిపి మునుస్వామి,తదితరులు పాల్గోన్నారు.

## వెలుగు ఇన్‌చార్జి ఏపీఎంపై ఎందుకు చర్యలు తీసుకోరు ?



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరు సంఘమిత్రలో ఇన్‌చార్జి ఏపీఎంగా పనిచేస్తూ ఎన్నికల కమిషన్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించి వైసీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన వెలుగు ఇన్‌చార్జి ఏపీఎం వెంకటస్వామిపై చర్యలు తీసుకోవడంలో ఎన్నికల అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మంగళవారం కోవూరు తహసీల్దార్ విజయశ్రీని.. మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఇన్‌చార్జి ఏపీఎం ఆడియో వ్యవహారం బయట పడినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇచ్చినా తాత్సారం చేయడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఈ విషయంలో ఎన్నికల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పార్టీ తరఫున తాము చేసే కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు తహసీల్దార్ స్పందిస్తూ ఈ విషయం కోవూరు ఎన్నికల అధికారుల దృష్టిలో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వంశీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సీనియర్ పార్టీ నాయకులు అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, సాధిక్, తదితరులు ఉన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలను అందిస్తున్నామని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పీఎం ప్రణామ్ కార్యక్రమంలో భాగంగా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రకాల పచ్చిరొట్ట విత్తనాలు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం కాలువ నీటిపై ఆధారపడిన పొలాల్లో వరి వేయడం లేదు కాబట్టి పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకుని భూమి ఆరోగ్యాన్ని మరింత కావాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు జింక్, జిప్సమ్, రోటావేటర్లు, టార్పాలిన్‌లు , బ్యాటరీ స్ప్రేయర్‌లను సబ్సిడీతో అందజేయాలని ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, చైతన్య, తదితరులు ఉన్నారు.

## వేగూరులో ఆరోగ్య సురక్ష శిబిరం విజయవంతం



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్యాంప్‌లో వైద్యులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. ప్రధానంగా ఈ శిబిరంలో కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన కానవచ్చింది. ఆప్తమాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీప్రసన్న ప్రత్యేకంగా చొరవ తీసుకుని కంటి రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని వారికి సలహాలు, సూచనలు ఇస్తూ ఈ శిబిరం నిర్వహించడం పట్ల ఈ శిబిరానికి వచ్చిన రోగుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో అన్ని వ్యాధులతో కాకుండా ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఇర్ఫాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## తూతూ మంత్రంగా వేలంపాట నిర్వహించడంతో వాయిదా



**నెల్లూరు,మే 28,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రతి ఏడాది లాగానే వేలంపాట నిర్వహించారు.అయితే వేలంపాటలో పాల్గొన్నవ్యక్తులను పక్కనపెట్టి ఆలయ నిర్వాహక్కుల స్వార్థం కోసం వారికి అనుకూలమైన వారికి తక్కువ ధరకి కేటాయించడంతో వేలంపాటలో పాల్గొన్న వ్యక్తులకు చేసేది ఏమిలేక నిరాశతో వెనుతిరిగి వెళ్లారు.అయితే వేళ తరబడి ఆలయ కమిటీ సంబంధించిన వ్యక్తులకే కేటాయించడం ప్రజల్లో పలు అనుమానాలు వెలువెత్తుతున్నాయి.దీంతో వేలంపాట వాయిదా పడింది.జిల్లా ఎండోమెంట్ అధికారులు వేలంపాటపై సమగ్ర విచారణ జరిపించి వేలంపాటలో పాల్గొనే వారికి అవకాశం కల్పించాలిని ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్



**కావలి, మే 28 ప్రభాతవార్త :** తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. తెలుగుదేశం కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడారు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారన్నారు. అద్భుతమైన పాలన అందించారన్నారు. సంక్షేమ పథకాలకు ఆధ్యుడు ఎన్టీఆర్ అని చెప్పారు. సినీ రంగంలో ఎన్నో చిత్రాల్లో నటించి ప్రజలను మెప్పించారన్నారు. ఆంధ్రుల ఖ్యాతిని దేశవిదేశాలలో విస్తరింపజేశాడని కొనియాడారు. సినీ రంగంలో, రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం, ఆయన కలలను సాకారం చేస్తూ నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడుపుతున్నారని తెలిపారు. ఎన్టీఆర్ బాటలో అందరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, ఏగూరు చంద్రశేఖర్, మొగిలి కల్లయ్య, చవల రామకృష్ణ, షేక్ రఫీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నందమూరి, నారా వంశాభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వెండి డాలర్లకు ప్రత్యేక పూజలు



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమజ్జయింతిని పురస్కరించుకుని మూడు సంవత్సరాల లోపు పిల్లలకు 300 వెండి డాలర్లను అందజేయనున్నారు. వీటికి సంబంధించి మంగళవారం ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతీ నాగార్జున, సత్యవతిలు వీటిని చిన్నారులకు ఉచితంగా అందజేసేందుకు ముందుకు వచ్చారన్నారు. సుమారు 50 వేలు విలువ చేసే ఈ వెండి డాలర్లు ఇచ్చిన ప్రభావతి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని, స్వామివారి కరుణా కటాక్షాలు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, దివంగత పెద్ది ప్రభావతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్నది టీడీపీ ప్రభుత్వమే !



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** జూన్ 4వ తేది జరగనున్న కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ విజయబావుటా ఎగురవేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కోవూరు టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. అదేవిధంగా ఈ ఐదేళ్ల పాటు కోవూరు నియోజకవర్గంలోని ప్రకృతి వనరులను వైసీపీ నాయకులు యథేచ్ఛగా దోచుకున్నారని విమర్శించారు. ఇటువంటి అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఇప్పటికే ప్రజలు ఎన్డీఏ కూటమి పట్ల పూర్తిస్థాయిలో విశ్వాసం కూడా చూపారని, జూన్ 4వ తేది ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు విజయ్‌బాబు, గాదిరాజు అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, మస్తాన్, మహేష్, మురళి, శ్యామ్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

**బిట్రగుంట, మే 28 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట-అల్లూరు రోడ్డు రైల్వే స్టేషన్ల మధ్య 205/9-7 కి.మీ.వద్ద ఎగువ లైన్‌లో మంగళవారం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని కనుగొన్నట్లు జిఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతుడి వయసు 60-65 సంవత్సరాల మధ్య వుంటుందని, బులుగు రంగు ఫుల్‌షర్ట్, వైట్ కలర్ లుంగీతో పాటు తెలుపు, పచ్చని రంగు గల టవల్ ధరించి వున్నట్లు తెలిపారు. మృతుడి ఎడమ చేతి చిటికెన వేలుకు మేరి మాత వెండి ఉంగరం ధరించి వున్నాడని, తెల్లని నరసిన గడ్డం, జుట్టు కలిగి వున్నాడని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## రాజకీయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు ఎన్టీఆర్‌తోనే



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఏకైక నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్ అని మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి కొనియాడారు. కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత నేత ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద, బడుగు బలహీన వర్గాల కోసం ఆ మహనీయుడు ఎంతో కృషి చేశారన్నారు. భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ ఉండాలనే ఆశయంతో ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు ఉండాలనే కార్యక్రమాలను అమలు చేశారన్నారు. పింఛన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఆస్తిలో మహిళలకు కూడా సమాన హక్కు ఉందని, అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు ఆయనే అన్నారు. అటువంటి మహనీయుని రాబోయే తరాల వారు గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు విజయ్‌బాబు, గాదిరాజు అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, మస్తాన్, మహేష్, మురళి, శ్యామ్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, మే 28 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా మొలకల ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**ఉదయగిరి, మే 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశ్వ విఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతనబోయిన శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహానేత నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా నేటి యువకులు తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని వారు సూచించారు. అనంతరం పలువురు పేద ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 101 వ జయంతి వేడుకలు



**కందుకూరు, మే 28, ప్రభాతవార్త :** కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం పార్టీశ్రేణులతో కలసి కేక్ కట్‌చేశారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్‌టి ఆర్ కు నివాళులు అర్పించారు.కందుకూరు పరిసర ప్రాంతాలలోని గ్రామాలలో ఎన్‌టిఆర్ జయంతిని పార్టీ శ్రేణులు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, మన్నేపల్లి రఘు, కంటే సాయిబాబా, కార్పొరేటర్లు చేజర్ల మహేష్, బద్దెపూడి నరసింహ గిరి, టిడిపి నాయకులు మేకల మధు, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, షంషుద్దీన్, వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, పురుషోత్తం యాదవ్, పల్నాటి మస్తాన్ నాయుడు, వాదనాల వెంకటరమణ, షేక్ రసూల్, సుధాకర్, పావల్ల ప్రసాద్, ఖాదర్ భాషా, ఓబుల్ రాజు, పఠాన్ జాఫర్ ఖాన్, ఖాదర్ భాషా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నటసార్వభౌముని జయంతి వేడుకలు



**వింజమూరు,మే28,ప్రభాతవార్త :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు , దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావ్ శతజయంతి వేడుకలను మండల తెలుగుదేశంపార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు . మండలంలోని గుండెమడకల, ఊటుకూరు, బత్తినవారిపల్లి, గోళ్ళవారిపల్లి, చాకలికొండ , కాటేపల్లి , వింజమూరులోని టిడిపి కార్యాలయం , కాకర్ల ట్రస్ట్ కార్యాలయాల్లో మంగళవారం ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ , మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావ్ తెలుగు చలనచిత్రరంగంలో గగనతారగా వెలుగొంది రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశంపార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే అధికారాన్ని చేపట్టిన మహానేతగా ఎన్‌టిఆర్ చరిత్రలో నిలిచాడన్నారు. అలాంటి మహానేత స్థాపించిన పార్టీలో నాయకులుగా, కార్యకర్తలుగా, అభిమానులుగా ఉండడం అదృష్టమన్నారు. ఎన్‌టిఆర్ మరణానంతరం తెలుగుదేశంపార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుగా సాగుతుందన్నారు. రామారావు పాలనలో మండల వ్యవస్థను తెచ్చారని, జనతావస్త్రాలు, పెన్షన్, రేషన్ తదితర సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారన్నారు. ఆ మహనీయుడు చూపిన బాటలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకతాటిపై నిలిచి క్రమశిక్షణ కలిగిన నాయకులుగా నిలిచి ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి, మాజీ ఎంపిటిసి సభ్యులు గురజాల వెంకటరమణయ్య , గణపం సుదర్శన్‌రెడ్డి, జూపల్లి రాజారావ్, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, గురజాలవాసునాయుడు , ఏగినేని శ్రీనివాసులునాయుడు, మంచాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి నాయుడు, కూనల వెంకటేశ్వర్లు నాయుడు , ఆరికొండ శ్రీనివాసులు, గంగపట్ల వెంగయ్య, తిరుపతాచారి, పెద్దేటి చెన్నయ్య, చల్లా మాల్యాద్రి , నీలం పెరుమాళ్ళు, అంచూరి శ్రీనివాసులు, చిట్టినేని వెంకటేశ్వర్లునాయుడు, బిజెపి నాయకులు దేగా మధుయాదవ్, అబ్దుల్‌నబి, భోజనపు ఆనంద్, మహిళానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన




**బిట్రగుంట, మే 28 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి ఎస్టీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిశోర బాలికల ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యునిసెఫ్ ఆధ్వర్యంలో బహిష్టు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి సిడిపివో సౌజన్య మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించాలని, పిరియడ్స్ సమయంలో తగిన జాగ్రత్తలు, పరిశుభ్రత పాటించాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.కోటేశ్వరి, ఎఎన్‌యంలు, మహిళా సంరక్షణ సహాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బోగోలులో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి



**బిట్రగుంట, మే 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు వారి గౌరవాన్ని కాపాడడమే కాకుండా సినిమా, రాజకీయ రంగంలో తనదైన శైలిలో చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళపల్లి సుధీర్‌బాబు, కాండ్ర రఘురామయ్యనాయుడు, కోడూరు వెంకటేశ్వరరెడ్డి, పైడి హర్ష, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జన్మదిన వేడుకలకు సంబంధించి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.

## దేశంలో సంక్షేమ పాలనకు ఆధ్యుడు స్వర్గీయ ఎన్టీఆర్



**కావలి రూరల్, మే 28 ప్రభాతవార్త :** దేశ చరిత్రలో సంక్షేమ పాలనకు ఆజ్యం పోసిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి సీనియర్ నాయకులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో మంగళవారం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. తెలుగు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ కారణజన్ముడు అని తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిన మహనీయుడని కొనియాడారు. తెలుగు జాతి వున్నన్ని రోజులు ఆయనను గుర్తు చేసుకుంటారన్నారు. బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడలలో మనమంతా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనందరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులు గోల్‌మాల్‌పై సెక్రటరీ ప్రశ్నించిన మహిళలు



**చేజర్ల మే 28 ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీకి సంబంధించి సుమార్ 6 లక్షల రూపాయాలు గోల్‌మాల్ జరిగినట్లు గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శిని ప్రశ్నించిన సంఘటన చేజర్ల మండలంలోని ఉలవపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామ పంచాయితీకి వచ్చిన నిధులను పంచాయితీ కార్యదర్శి సుమార్ 6 లక్షలు నిధులు స్వాహా చేశారని వారు ఆరోపించారు. ఎలాంటి పనులు చేయకుండా నిదులను డ్రా చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిపై మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తు రికార్డులు చూపించాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై పంచాయితీ కార్యదర్శిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లా స్దాయి, మండల స్దాయి అధికారులు పూర్తి స్దాయిలో విచారణ జరపాలని వారు కోరారు.

## చరిత్రలో చిరస్దాయిగా నిలిచిన వ్యక్తి ఎన్‌టిఆర్



**కలువాయి మే 28 ప్రభావార్త :** నందమూరి తారకరామారావు పేరు చరిత్రలో చిరస్దాయిగా నిలిచివుంటుందని ప్రజాసేవలో చలనచిత్రపరిశ్రమలో ఎన్‌టిఆర్ కంటు ఒక మైలురాయి ని చేరవేసుకున్న ఘనుడు ఎన్‌టిఆర్ అని టిడిపి పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 101 వ జయంతి సందర్బంగా మంగళవారం స్దానిక పార్టీ కార్యాలయం నందు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణి చేశారు. ఎన్‌టిఆర్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. తెలుగువారి ఖ్యాతిని ప్రంపంచానికి పరిచయం చేసిన తెలుగుతేజం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్‌టిఆర్ అని ఈ సందర్బంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్, 1,2 ఇన్‌చార్జిలు గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, మాజీ మండల ఉపాధ్యాక్షులు చల్లా శ్రీనివాసులు రెడ్డి, పార్టీ టౌన్ అద్యక్షులు చిల్లకూరి ప్రసాద్, నాయకులు, పీర్ల సోయ్యయాదవ్, వేణుగోపాల్ రెడ్డి, ఎ.మల్లికార్జునయ్య, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## గిరిజన కాలనీలలో వైద్యపరీక్షలు



**కలువాయి మే 28 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా సచివాలయాల పరిధిలో ఉండే గిరిజన కాలనీలలో గిరిజనులకు వైద్యపరీక్షలను కలువాయి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రామకుమారి, విజయలక్ష్మిల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని నూకనపల్లి, ఎస్‌టి కాలనీలో వృద్దులకు పిల్లలకు తలసేమియా వ్యాధి గురించి రక్త పరీక్షలను నిర్వహించారు. గ్రామానికి దూరప్రాంతాల లో నివశిస్తు గిరిజనులు కనీసం వైద్యపరీక్షల కొరకు ఆసుపత్రికి చేరువకాని స్దితిలో ఉండగా వారిపట్ల శ్రద్ద కనబరచి వైద్యసిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఎఎన్ఎం ప్రమీలా, హెల్త్ అసిస్టెంట్ మాకిరెడ్డి హరిప్రసన్న కమలాకర్‌రెడ్డి, ఆశావర్కర్ లక్ష్మమ్మ ,సిబ్బంది ఈకార్యక్రమంలో వైద్యపరీక్షలు నిర్వహించారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**సైదాపురం, మే28, ప్రభాతవార్త :** పేద ప్రజల అభ్యున్నతి కోసం వారిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎనిమిది నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి నిత్యం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం వారి ఆశాజ్యోతిగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ మండల సమన్వయకర్త తానంకి నానాజి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని పార్టీ కార్యాలయంలో వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను మండల పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తానంకి నానాజి ముఖ్య అతిధిగా పాల్గొని నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్ చౌదరి, సుబ్రహ్మణ్యం రాజు, వెంకటేశ్వర్లురెడ్డి, రాజశేఖర్‌రాజు, కేపిరాజు, వరికొండ సురేంద్ర, సుబ్రహ్మణ్యం నాయుడు, దయాకర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, దశయ్యనాయుడు, కిరణ్‌కుమార్ యాదవ్, రమేష్‌బాబు, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష పేదలకు వరం : ఎంపిడిఓ




**వరికుంటపాడు, మే28, ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయిలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేదల పాలిట సురక్ష కార్యాక్రమము వరం లాంటిదని ఎంపిడిఓ వెంకటకృష్ణకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో భాగంగా ప్రత్యేక వైద్య బృందం చే 250 కి వివిధ వైద్య సేవలను అందజేసి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకటక్రృష్ణకుమారి మాట్లాడుతూ ప్రత్యేకంగా గ్రామాల్లో వైద్య పరంగా సమస్యలు ఎదుర్కోంటున్న వారికి ఈ క్యాంపులో ఉచితంగా వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు అయోషా, షబ్నం, కోటేశ్వరరావు, పంచాయతా కార్యదర్శి బద్దిపూడి హరి, పిహెచ్ఎన్ సుశీలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ లు వెంకటయ్య, మేరి ఎవాలిన్, హెల్త్ అసిస్టెంట్ లు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జన్మోత్సవానికి ముస్తాబవుతున్న ఆలయాలు



**కందుకూరు, మే 28, ప్రభాతవార్త :** జూన్ 1 శ్రీరామధూత ఆంజనేయస్వామి జన్మోత్సవానికి గ్రామగ్రామాన ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం, మండలాలలో ఉన్న రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాలు లో జూన్ 1న ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు అన్ని ఎర్పాట్లు చేస్తున్నారు.

## దువ్వూరులో ఉచిత వైద్యశిబిరం




**సంగం మే 28 ప్రభాతవార్త :** సంగం మండలం దువ్వూరు గ్రామంలో శ్రీషిర్డిసాయిబాబా మందిరం చతుర్దశ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం నెల్లూరు మాదవ్ దయాబిటిస్ సెంటర్ వారిచే అంజనీ ప్రధమ చికితలయం వ్యవస్దాపకులు మాలకొండ శ్రీహరిబాబు ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరం దువ్వూరు గ్రామ పెద్దలు సాయిబాబా గుడి కమీటి మెంబర్ శివకుమార్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 14 సంవత్సరాల నుండి దువ్వూరు గ్రామంలో ప్రధమ చికిత్సలు అందిస్తున్న మాలకొండ శ్రీహరిబాబు ఆద్వర్యంలో షిర్డి సాయిబాబా మందిరం వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని ప్రముఖ వైద్య నిపుణుల్ని ఆహ్వానించి వారిచే గ్రామంలోని పేద ప్రజలకు ఉచిత వైద్యశిబి రాలు అందిస్తు ఆరోగ్యపరంగా ఎన్నె సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని శ్రీహరిబాబును అభినందించా రు. ఈ శిబిరం నందు దువ్వూరు పరిసరప్రాంత ప్రజలకు, భక్తులకు ఉచితంగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మాదవ్ దయాబిటిస్ సెంటర్ టెక్నిషియన్స్ పాల్గోని వైద్యసేవలు అందించారు.

## కొడవలూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.



**కొడవలూరు మే 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, కీర్తిశేషులు స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కొడవలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కాక్యాలయం నందు మంగళవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను మండల నాయకులు, కార్యకర్తలు మధ్య మండల పార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి జివిఎన్ శేఖర్‌రెడ్డి హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయనకు పుష్పాంజలితో నివాళులు అర్పించారు. అనంతరం 101వ జయంతి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచడము జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్నా శివకుమార్, చెముకుల వెంకయ్య, కోదూరు చంద్రశేఖర్‌రెడ్డి, కోదూరు సుధాకర్‌రెడ్డి, నవీన్, సురేష్ రెడ్డి, దొరబాబు, మస్తాన్, కిష్టయ్య, జమీర్ తదితరులు పాల్గోన్నారు.

## చంద్రగిరి రోడ్డు ప్రమాదంలో మనుబోలు మహిళ దుర్మరణం



**మనుబోలు, మే28, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా బెంగుళూరు-తిరుపతి జాతీయ రహదారిపై చంద్రగిరి దగ్గర సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మనుబోలుకు చెందిన ఆకురాతి పద్మమ్మ(57) దుర్మరణం చెందింది. ఆమె పార్థివ దేహాన్ని మంగళవారం మనుబోలు తీసుకువచ్చి తమ్ముళ్ల గంగాధర్ అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక కోదండరామపురం చర్చి వద్ద పద్మమ్మకు చిన్న టిఫిన్ అంగడి నిర్వహిస్తుంది. ఆ టిఫిన్ అంగడితో కొడుకు సురేష్‌ను పోషించుకుంటూ జీవిస్తుంది. ఇక్కడ చంద్రమౌళి గిరిజన కాలనీలో పద్మమ్మ అంటే అందరికి భాగా పరిచయం ఉన్న మహిళ. చంద్రగిరి వద్ద వెళ్తున్న కారు డివైడర్‌ను ఢీకొని ఐదు మంది దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక కోదండరామపురంకు చెందిన ఆకురాతి పద్మమ్మ కూతురు నీరజ, ఆమె భర్త శ్రీనివాసులు, శ్రీనివాసులు సోదరుడు శేషయ్య, ఆయన భ్యా జయంతి ఉన్నారు. వీరిలో పద్మమ్మ కుమార్తె నీరజకు హిమోగ్లోబిన్ తక్కువైందని డాక్టర్లు సీఎంసీకి వెళ్లి చూపించుకోమని చెప్పారు. ఈ ప్రయత్నంలో వీరి నలుగురితో పాటు పద్మమ్మ కూడా కూతురి వెంట కారు ఎక్కి ప్రయాణమైంది. చంద్రగిరి వద్ద డ్రైవర్ షమీర్ నిద్రపోయి కల్వర్టుకు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా డ్రైవర్ షమీర్, శేషయ్య, ఆయన భార్య జయంతి, నీరజ, పద్మమ్మ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర గాయాలు పాలైన శ్రీనివాసులు నెల్లూరు మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శేషయ్య, జయంతి, షమీర్, పద్మమ్మ అంత్యక్రియలు మంగళవారం ఉదయం ముగిశాయి. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నీరజ ప్రాణాలు విడిచింది. ఆమె మృతదేహాన్ని అంబులెన్స్‌లో మంగళవారం ఇందుకూరుపేట మండలం నరసాపురం తీసుకెళ్లారు. పద్మమ్మ మృతితో అమాయకుడైన సురేష్ నిరాశ్రయుడయ్యాడు. ఆమె మృతితో ఈ ప్రాంతంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగ నందమూరి జయంతి




**జలదంకి, మే28, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నటంత్న డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన జలదంకిలో ఘనంగ నిర్వహించారు. స్తానిక తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నేతలు పెద్దసంఖ్యలో పాల్గ్గొగ ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమా లలువేసి ఘన నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ ఆమరహై వంటి నినాదాలతో ఆప్రాంతం మిన్నంటింది. టిడిపి సీనియర్ నేత వంటేరు జయచంద్రారెడ్డి చేతు లమీదుగ కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్బంగ నేతలు మాట్లాడుతు సినీ, రాజకీయ రంగాలలో అగ్రగామిగ వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదివ లా వ్యాపింపజేవారన్నారు. చలనచిత్ర రంగంలో తన నటనా చాతుర్యంలో శ్రోతలను ఉర్రూతలూగించి అంద రి గుండె ల్లో చెరగని ముద్రవేశారన్నారు. రాజకీయరంగ ప్రవేశంచేసి పార్టీని స్థాపించి అనతికాలంలోనే దేశ చరిత్రలోనే పెను సంచలనం నమోదుచేసి కీర్తిగడించారన్నారు. ముఖ్యమంత్రిగ తన మార్క్ పాలనతో అందరికి ఆదర్శప్రాయుడిగ నిలిచాన్నారు. దేశ ప్రజల గుండెల్లో చెరగనిముద్రవేసిన నందమూరి చిరస్థాయిగ నిలిచారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో కాకర్లట్రస్ట్ భాద్యులు గంటా అశోక్, కాసు చెంచునాయుడు, మండలాధ్యక్షుడు గోచిపాతల వెంకటరమణయ్య, నేతలు కూరపాటి మాలకొండారెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, దగుమాటి శ్రీనివాసులరెడ్డి, కోర్సిపాటి మాధవరెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, రామకృష్ణారెడ్డి, స్వర్ణా కొండపనాయుడు, దశరధరామానాయు డు, కొల్లా రాధాకృష్ణ, ఏగూరి రఘు, నక్కా మధవరావు, డాక్టర్ పివి రమణయ్య, ఒంగోలు మాల్యాద్రి, పచ్చా పెంచలనాయుడు, నిమ్మలపల్లి రామచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 101 జయంతి



**బుచ్చి మే 28 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలో టిడిపి నాయకులు వింజం రామానాయుడు నేతృత్వంలో ఘనంగా ఎన్‌టిఆర్ 101 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామానాయుడు మాట్లాడుతు తెలుగుప్రజల ఆరాధ్యదై వం, తెలుగు దేశం పార్టీ వ్యవస్దాపకులు, విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు అని కొనియాడారు. దివంగతనేత నందమూరి తారకరామారావు అటు చిత్రసీమలోను, ఇటు రాజకీయ రంగంలోను రారాజుగా వెలిగాడని ఆయన ప్రశంసించారు. ఆయన లేని లోటు ఎన్నటికి తీర్చలేనిదని అన్నారు. ప్రజలలో రాజకీయ చైతన్యం వచ్చింది ఎన్‌టిఆర్‌తోనే అన్ని కొనియాడారు. సంక్షేమం అనే పదానికి నిర్వచనం చెప్పిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. టిడిపి నాయకులు దశరద్‌కుమార్, చెంబేటి ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బాలశీను తదితరులు పాల్గోన్నారు.

## అల్లూరులో ఎన్టీఆర్ జయంతి



**అల్లూరు, మే 28 ప్రభాతవార్త :** అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బీద గిరిధర్, మేడా రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అల్లూరు మండల టిడిపి నాయకులు మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పలగాటి శ్రీనివాసు లురెడ్డి, సామంతుల కిరణ్‌కుమార్‌రెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి కృష్ణచైత న్య, అలగర రమణయ్య, రుద్రయ్య, అంబటి రాజేంద్ర, ఆట తిరుమల, కత్తుల శ్రీకాంత్, రామకృష్ణ, బిట్ర గుంట చైతన్యరెడ్డి, ఏగూరు శ్రీనివాసులు, కావలి జగన్మోహన్‌రావు, కావలి వెంకయ్య, గుమ్మడి పొట్టెయ్య, గండవరపు శీనయ్య, ఎస్.కె.ఖదీర్, సామంతుల పరంధామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు ఎన్‌టిఆర్



**వరికుంటపాడు, మే28, ప్రభాతవార్త :** తెలుగుజాతి గౌరవాన్ని ఔనతా య్న్ని ప్ర పంచానికి చాటిచెప్పిన మాజీ ముఖ్యమం త్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు అందరికి ఆదర్శప్రాయుడని తెలుగుదేశం పార్టీ యు వ నాయకుడు పేరం సుధాకర్‌రెడ్డి అ న్నారు. మంగళవారం ఎన్‌టిఆర్ 101వ జయంతి సందర్బంగ స్థానిక పార్టీ కార్యా లయంలో జరిగిన వేడుకల్లో గణేశ్వరాపు రం తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొని ఎన్‌టిఆర్ చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. మండల నేతలతో కలసి కేక్‌ను కట్‌చేసి ఆనందాన్ని వ్యక్తం చేశా రు. ఈసందర్బంగ పేరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు పేద ప్రజల ఆశాజ్యోతి ప్రజల మనిషిగ పేరుపొందిన ఎన్‌టిఆర్ తన ఆదికార కాలంలో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడదంతోపాటు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగ నిలిచారన్నారు. ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నఎన్‌టిఆర్ అందరికి ఆదర్శ నాయకుడన్నారు. ఈకార్యక్రమంలో పార్టీనేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విక్రయ కేంద్రాల్లో అపరిశుభ్రతకు భారీ జరిమానాలు విధిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపార వాణిజ్య ప్రాంగణాలను వాటి నిర్వహకులు క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,ముఖ్యంగా ఆహార విక్రయ కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ జరిమానాలు విధిస్తామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు స్థానిక చిల్డ్రన్స్ పార్కు రోడ్డులోని ప్రధాన మార్గం వెంబడి ఉన్న వివిధ హోటళ్లు, బేకరీలు, ఆహార విక్రయ కేంద్రాల ప్రాంగణాలను డాక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ అన్ని వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటిపై నగరపాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. పరిశుభ్రతా ప్రమా ణాలను పాటించని వివిధ దుకాణాలకు 10 వేల రూపాయల జరిమానాలు విధించి, కొన్ని దుకాణాలను మూసివేశారు. డాక్టర్ నేతృత్వంలోని ఆరోగ్య శాఖా విభాగం బృందం నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగంపై వివిధ దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ క్రయవిక్రయాలు జరపరాదని కురాణాల నిర్వాహకులకు డాక్టర్ నిర్దేశించారు. ప్రజలంతా కార్పొరేషన్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్దాలను అందజే యాలని, బహిరంగ ప్రదేశాల్లో విసర్జిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హెచ్చరించారు. డ్రైను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్దాలను వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతాయని వివరించారు.

## రాపూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**రాపూరు, మే28ప్రభాతవార్త :** మంగళవారం స్వర్గియ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రా వు(ఎన్టీఆర్)జయంతి వేడుకలను టిడిపి మం డల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. తెలు గుదేశం పార్టీ రాష్ట ఎస్సీ సెల్ నాయకుడు పచ్చిగళ్ల రత్నంనివాసంలో ఎన్టీఆర్ చిత్రపఠం ఏర్పాటు చేసి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం ఆయన జయంతి సందర్బంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్బంగా వెంకటేశ్వ రెడ్డి మాట్లాడుతూ దేశంలో తోలిసారిగా ప్రాంతియ పార్టీ ఏర్పాటుచేసినవెంటనే ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కోనియాడారు. తెలుగుజాతి గౌరవాన్నిజాతియ స్థాయిలో నిలబెట్టన మహోన్నత వ్యక్తి ఆయన అని వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు షేక్ ఖాజా మోహిద్దీన్, మండలమహిళా ఆధ్యక్షురాలు చిల్లుపూరి రమణమ్మ, మైనారిటీ నాయకుడు ఆరీప్, పార్టీ నాయకులు సాంబయ్య, రవీంద్రారెడ్డి, ఐటిడిపిసాయి, వెంకటేశ్వర్ల నాయుడు, బొక్కిసం రమే ష్, మహే ష్, పాపయ్య, రాజా, సింహాద్రి, పరంధామిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోపి, రమేష్, తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు ,అనుబంధ కమిటీ నాయకులు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గోన్నారు.

## గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు : డియస్పీ



**ఆత్మకూరు,మే28,ప్రభాతవార్త** : ఆత్మకూరులోని డియస్పీ కార్యాలయంలో మంగళవారం డియస్పీ కోటారెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కౌంటింగ్ ప్రక్రియ జూన్ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దువలన ఆత్మకూరు డివిజన్ పరిధిలో కౌంటింగ్ తర్వాత ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘట న లు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఎవరైనా గొడవలకు దిగినా, ప్రేరేపించే చర్యలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎసీ ్ప సూచనలు, ఆదేశాల మేరకు డివిజన్‌పరిధిలోని అన్ని చోట్ల తనిఖీలు చేపడుతున్నామని ప్రజలుసహకరించాలని డియస్పీ కోరారు. సిఐ జి.వేణు పాల్గొన్నారు.

## స్థాయి మరిచి సోమిరెడ్డి ప్రవర్తనా తీరు



పొదలకూరు, మే 28, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా చలామణి అవుతూ మంత్రి పదవిని నిర్వహించిన వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అని, కానీ స్థాయి మరిచి జిగుచ్ఛాపూర్వకంగా ఆయన ప్రవర్తిస్తున్న తీరు ప్రజల్లో నానాటికి స్థాయిని దిగజారుస్తున్నా సోమిరెడ్డికి విషయం బోధపడడం లేదని పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కాకాణి గురించి సోమిరెడ్డి మాట్లాడుతున్న మాటలు వైసిపి నాయకులు మాత్రమే కాదు ప్రజలందరూ ఖండిస్తున్నారని అన్నారు. కాకాణిని విమర్శించడానికి సోమిరెడ్డి దగ్గర ఏమీ లేక నోటికి వచ్చినట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జడ్పి చైర్మన్‌గా రెండు సార్లు ఎమ్మెల్యేలుగా, మంత్రిగా పనిచేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులు చేపట్టారని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలు అందేలా పాటుపడ్డారని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో అనుక్షణం ప్రజలవెంటే ఉంటూ ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా కాటుకు గురైన రోగులను పరామర్శిస్తూ క్వారంటైన్ సెంటర్లను ఏర్పాటు చేసి అలాగే వైద్యశాలల్లో అన్ని వసతులను అందుబాటులో వుంచి ప్రజాప్రాణాలకు రక్షణగా నిలబడ్డారని ఇది నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ మర్చిపోలేని సంఘటనలని ఆయన గుర్తు చేసారు. కరోనా కాలంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్రాలు వదిలి ఆయన ప్రాణాలు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అడ్రస్సు లేకుండా వెళ్లి పోయాడని ఈ విషయం టిడిపి వారికి, వైసిపి వారికి, సర్వేపల్లి ప్రజలకి తెలిసిన విషయమేనని ఆయన ఎద్దేవ చేసారు. ఇప్పటికైనా సోమిరెడ్డి ప్రవర్తనా తీరును మార్చుకోవాలని స్థాయికి తగ్గ మాటలు మాట్లాడాలని ఆయన సూచించారు. మంత్రి కాకాణిని ఓడించేందుకు సోమిరెడ్డి పడరాని పాట్లు పడ్డారని నగదు ప్రవాహంలా పంచి ఓట్లు కొనుగోలు చేసే ప్రయత్నాలు చేసాడని ఎక్కడా ప్రజలు అందుకు ఆమోదించలేదని అన్నారు. ఇప్పటికే కాకాణి చేతుల్లో రెండు పర్యాయాలు ఓడిపోయినా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మూడో పర్యాయం ఓడిపోయి మొత్తం ఆరు సార్లు ఓడిపోయిన నాయకుడిగా, వ్యక్తిగా తన రికార్డు తానే సొంతం చేసుకుంటున్నాడని సర్వేపల్లిలో ఎప్పటికీ కాకాణి గోవర్ధన్ రెడ్డికి విజయం తప్ప అపజయం ఉండదని సర్వేపల్లి ప్రజలు కాకాణి కుటుంబ సభ్యులని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్దమళ్ళు రమణారెడ్డి, కోణం బ్రహ్మయ్య, అంజాద్ భాషా, వేణు రెడ్డి, శివ, రూపాచ్చారి, వాకాటి శివారెడ్డి, బొల్లినేని భారతమ్మ, విజయభాస్కర్ రెడ్డి, గుంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**వింజమూరు,మే28,ప్రభాతవార్త** : వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసి యున్న వెంకటేశ్వరస్వామి కళ్యాణవేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం తిరుమలానగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, కళ్యాణం నిర్వహించారు.ఉభయకర్తలుగా ఎం.రవి ,దివ్య , మనీష్వన్‌రెడ్డి, భవిష్యనందన, మేకల విష్ణువర్ధన్‌రెడ్డిలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఉద యాన్నే ఉభయదాతలు స్వామివారికి పూజా సామాగ్రిని భాజాభజంత్రీల నడుమ ఆలయానికి తీసుకువెళ్ళారు . ఆలయ ప్రధానార్చకులు తిరుమలాచార్యులు , కుమారాచార్యులు స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిపించి స్వామివారిని, అమ్మవార్లను పుష్పాలతో ప్రత్యేకంగా సర్వాంగసుందరంగా అలంకరించి కళ్యాణవేదిక వద్దకు తీసుకెళ్ళారు. కళ్యాణఘట్టాన్ని వేదపండితులు సాంప్రదాయబద్ధంగా జరిపించారు. భక్తులు స్వామివారిని కళ్యాణాన్ని కనులారా తిలకించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## జీవనశైలితో మంచి ఆరోగ్యం




**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త – వైద్యం** మనిషి తన జీవన శైలి మార్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని డాక్టర్ వైఎస్‌ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పూర్వ రిజిస్టర్ ప్రస్తుత గుంటూరు వైద్య కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మకాలజీ హెచ్‌ఓడి డాక్టర్ కె. శంకర్ తెలిపారు. ప్రజాసైన్స్ ఉద్యమ నేత డాక్టర్ జి. విజయ్ కుమార్ 9వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సాయంకాలం నగరంలోని డాక్టర్ జీవీకే ట్రస్ట్ నెల్లూరు ఆసుపత్రిలో జీవనశైలి వ్యాధుల విచారణ అదుపు ఆహారం ఉపవాసం పాత్ర అనే అంశంపై స్మారకోపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ బీపీ షుగర్ , ఊబకాయం లాంటి సమస్యలు సమాజంలో 30 శాతం పైగా పెరిగాయి అన్నారు. వీటి వల్ల కిడ్నీ లివర్ క్లోమం, ఊపరితిత్తులు ఇలాంటివి దెబ్బతింటున్నాయన్నారు. క్యాన్సర్ హృద్రోహులు పెరిగారన్నారు. వీటికి తోడు జల వాయు ఆహార కాలుష్యాలు పెరిగినందువల్ల కొత్త కొత్త రోగులు వస్తూ ప్రజలు ఆరోగ్యాన్ని హరిస్తున్నాయన్నారు. 100 ఏళ్ల క్రితం ఇలాంటి సమస్యలు లేవన్నారు. వీటికి ప్రధాన కారణం కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే బియ్యం, గోధుమలు, రిఫండ్ లాంటి నూనెలు కారణమన్నారు. అందువల్ల పిండి పదార్థాలను సాధ్యమైనంత వరకు వాడకూడదు అన్నారు. కూరగాయలు ప్రోటీన్స్ అధికంగా పొప్పులు, నెయ్యి, గుడ్డు మీగడ వెన్నలాంటివి వినియోగించాన్నారు. నాటు జామ అవకాడో లాంటి ఫలాలు తీసుకోవాలన్నారు. 16 గంటల ఇంటర్నెట్ ఫాస్టింగ్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపదన్నారు. ఇవన్ని తాను ప్రయోగాల ద్వారా నిరూపించాలన్నారు. మెడికల్ ఫీజీ చేస్తున్న తన విద్యార్థుల సైతం ఇలాంటి ప్రయోగాలు చేసి అద్భుత ఫలితాలు సాధించారన్నారు. ట్రస్ట్ నిర్వహణలో ఒకరైన మాల్యాద్రి మాట్లాడుతూ దివంగత డాక్టర్ విజయకుమార్ స్ఫూర్తితో ప్రజారాజ్యం కోసం తాము ఇలాంటి సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు వేణు, గాలి శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, నూనె నారాయణ, న్యాయవాదుల అబ్బాయి రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించిన పర్యవేక్షించిన ఆర్.ఓ జె.సి



**నెల్లూరు కార్పొరేషన్,మే 28,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల కౌం టింగ్ ప్రక్రియ నిర్వహణ ఏర్పా ట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో కలిసి 117-నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ పర్యవేక్షించారు.స్థానిక కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణాన్ని వారు మంగళవారం సందర్శించి,జరుగుతున్న ముందస్తు ఏర్పాటు చర్యలను వేగవంతం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళికబద్ధంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.

## నూతన పాఠ్యాంశాలపై శిక్షణ

**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త – వైద్యం** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల మారిన 10వ తరగతికి చెందిన నూతన పాఠశాలపై రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ జరిగింది. మంగళవారం స్థానిక హరినాథపురంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ ప్రారంభించిన హెడ్మాస్టర్‌ల అసోసియేషన్ నాయకుడు ఎం. చలపతి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదికలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ద్వారా ఈ శిక్షణను అందరూ ఉపాధ్యాయులకు అందేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఫిజికల్ సైన్స్ జీవశాస్త్రం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు శిక్షణ ఈ నెల 23న ఇస్తున్నామన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు రిసోర్స్ పర్స న్లు వచ్చి ఈ నెల 23న ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులకి శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణ వలన విద్యార్థులకు సులభతరంగా నూతన పాఠాలు చెప్పవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిసి ఉదయ్, కె. కృష్ణారెడ్డి, జి. కామయ్య, గౌస్ భాషా, మస్తానయ్య, జిలానీ భాష, వంశీ, చరణ్ బాబు నాయుడు, మారుతి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## జెనెక్స్‌విజన్ ప్రాంగణంలో ఉద్యోగమేళా



**నెల్లూరు,మే28 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక పార్థసారధి నగర్‌లోని జెనెక్స్ విజన్ బి-స్కూల్ ప్రాంగణంలో మంగళవారం ఐసిఐసిఐ లాంబోర్డు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగాల కోసం ఉద్యోగ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా జెనెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి,కొండలరావులు మాట్లాడుతు ఐసిఐసిఐ సంస్థ అసోసియేట్ డెవలెప్మెంట్ మేనేజర్ పోస్టులబర్తీకోసం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు 15మంది 3.5 లక్షల వార్షిక వేతనంలో ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి ఎంపికలను మరిన్ని నిర్వహించిన ప్రతి విద్యార్థి ఉద్యోగిగా కళాశాల నుండి భయటకి వెళ్ళాళ్లేలా కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటికే అనేక ప్రముఖ సంస్థలతో సంప్రదింపులు జరిపామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ మేనేజర్ మధుసూదనరావు, సైయద్ అల్తాఫ్‌బాషా, పిజీ కళాశాల ప్రిన్సిపాల్ తేజ, ప్లేస్‌మెంట్ అధికారి తేజ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



కావలి రూరల్, మే 28 ప్రభాతవార్త ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషినల్ ఎస్పీ (ఎఆర్) శ్రీనివాసరావు హెచ్చరికలు చేశారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో మంగళవారం కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో మాబ్ కంట్రోల్ ఎక్స్‌ర్సైజ్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మాబ్ కంట్రోల్‌ని ఏ విధంగా అరికట్టాలి అనే దానిపై పోలీసులు, స్థానికులతో మాబ్ కంట్రోల్ ఎక్స్‌ర్సైజ్ కళ్లకు కట్టినట్లు చూపించారు.అల్లరి మూకలు అల్లర్లు చేసినట్లయితే వారిని ఏ విధంగా చెదరగొట్టాలి, ఏ విధమైన వెపన్స్ ఉపయోగించాలి, చెప్పినా వినని వారిపై ఏ విధంగా చర్యలు తీసుకోవాలి, వారిపై తొలుత హెచ్చరించడం, గ్యాస్ ఉపయోగించడం, ఇంకా వినని పక్షంలో లాఠీచార్జ్ చేయడం, ఇంకా వైలెంట్‌గ మారినప్పుడు మాత్రమే వార్నింగ్ ఇచ్చి కాల్పులు జరపడం, కాల్పులు జరిపిన వెంటనే ఎవరికైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించడం వంటివి వాటిని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళ్ళకు కట్టినట్లు చేసి చూపించారు. అనంతరం డిఎస్పీ వెంకట రమణ మాట్లాడారు. రానున్న ఎన్నికల ఫలితాలలో ఎవరు ఓడినా , ఎవరు గెలిచినా కూడా క్షణికావేశానికి లోనుకాకూడదన్నారు. ఎవరూ కూడా ఇంటి నుండి బయటకు రాకూడదన్నారు. 144 సెక్షన్ అమలులో వున్నందున గుంపుగుంపులుగా వుండరాదన్నారు. నలుగురు కంటే ఎక్కువ వుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అందరు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సంయమనం పాటించి ఎటువంటి అల్లర్లు సృష్టించకూడదన్నారు. కౌంటింగ్ రోజున ఎలాంటి ఊరేగింపులు కానీ సమావేశాలకు కానీ అనుమతులు లేవన్నారు. బాణాసంచాకు కూడా అనుమతిలేదన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వన్‌టౌన్ సిఐ రాజేష్, టుటౌన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు, ఎఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబే



**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త – వైద్యం** ఏది ఏమైనా జూన్ 4 తర్వాత అధికారం చేపట్టబోయేది ముఖ్యమంత్రి అయ్యేది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అన్నారు. మంగళవారం నగరంలోని 47వ డివిజన్‌లో గుప్తా పార్క్ సెంటర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుబ్బారావు నెల్లూరు జిల్లా టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాత రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ధర్మవరం సుబ్బారావు, ఆ డివిజన్ ఇంచార్జి డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి కోట్లాది సామాన్యులకు అండగా, నిలిచిన ధీరుడు నందమూరి తారకరామారావు అని, ఎన్టీఆర్ అంటేనే ఒక స్ఫూర్తి, ఒక ఆదర్శం, ఆయన కృషి, క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, దీక్షాదక్షత ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని తెలియజేసారు. ఎన్టీఆర్ మానవతా దృక్పథం, సేవానిరతి, సామాజిక సంస్కరణాభిలాష, నమ్ముకున్న ప్రజలకు మంచి చేయడం కోసం ఎంతటికైనా తెగించగల సాహసం, తరతరాలకు ఆదర్శమే. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాదనకు పునరంకిÏతమవుదామని ఆయన పిలుపునిచ్చారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లని చాటుదాం. మొన్న జరిగిన ఎన్నికలలో మండుటెండలు సైతం లెక్క చేయకుండా పోలింగ్ బూత్‌లలో కిక్కిరిసిపోయిన ప్రజలే జగన్ రెడ్డి అరాచక పాలన అంతంమొందించేదానికి నిదర్శనమని, నెల్లూరులో పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలవకుంట భాస్కర్, సిద్ధకళాచారి, కోటపాటి రాజ, అబ్దుల్ రెహమాన్, అద్దంకి చంద్ర, సీమకుర్తి వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, విరమణచంద్ర, పిల్లా ప్రసాద్, ఏజాజ్, బల్లోల చంద్ర, పద్మాసింగ్, సారిక, ప్రవళిక, ప్రియాంక, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠ్యాంశాలపై శిక్షణా తరగతులు



**నెల్లూరు,మే28 ప్రభాతవార్త-విద్య** మంగళవారం నగరంలోని స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మారిన 10వ తరగతి నూతన పాఠపుస్తకాలపై రిసోర్స్ పర్సన్స్‌తో అధ్యాపకులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్ష్య , ప్రధాన కార్యదర్శులు ఉదయభాస్కర్, కృష్ణారెడ్డిలు మాట్లాడుతు నేడు శిక్షనా తరగతులు నిర్వహించటం జరిగిందని నేడు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రాల ఉపాధ్యాయులకు శిక్షణా తరగుతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని అధ్యాపకులకు దీనిని సది ్వనియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవి చెలపతి, కామయ్య, గౌస్‌బాషా, మస్తానయ్య, జిలానీ భాషా, వంశీ,చరణ్, మారుతీ కేశవ్, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ అక్రమ కోతను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



**ఉదయగిరి,మే28ప్రభాతవార్త** ఉదయగిరి మండలం కొండాయపాళెం పంచాయితీకి సంబందించిన రెవెన్యూ భూములలో అక్రమంగానరుకుతున్న జామాయిల్ కోతను రెవెన్యూ అధికా రులు అడ్డుకున్నారు. గ్రామంలోని రెవెన్యూ భూములలో అక్రమంగాజా మాయిల్ కోత చేస్తున్నారన్న గ్రామ స్తులు ఇచ్చిన సమాచారంతో రెవెన్యూ ,పోలిసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని కోతకు సంబందించిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని అక్కడ వున్న లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సర్వే నెం. 956,957,958లలో సర్వనాబాద్‌కి సంబందించిన ఒక వ్యక్తి 2014 సంవత్సరంలో అప్పటి తాహసిల్దార్ సహకారంతో వందల ఎకరాల భూమిని అడ్డగోలుగా రికార్డులలో ఎక్కించి అందుకు ప్రతిఫలంగా భారీ నగదుచేతులు మారినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ సర్వే నెంబర్‌లో వున్న భూమిని అర్హత లేకుండా కూడా ప్రభుత్వఉద్యోగాలు వున్నా పట్టించుకోకుండా,తగిన వయస్సు లేకున్నా,స్థానికులు కాకున్నా నియమ నిభందనలు తుంగలోతోక్కి ఒకే కుటుంబంలోని ఐదు మందికి వారి పేర్ల మీద ప్రభుత్వ భూములు రికార్డులలో నమొదు చేయడం అప్పట్లోసంచలనం సృష్టించింది. ఉదయగిరి మండలం కొండాయపాళెం పంచాయితీలో 100 ఎకరాల భూమని బడా బాబులుగా పేరుగాంచిన కొంత మంది తమ స్వార్ధానికి 100 ఎకరాల భూములు మీద తమ పేరును నమోదు చేసుకున్నారన్నఆరోపణలు వున్నాయి. గ్రామస్తులు ఎన్నో మార్లు తగిన విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లడంకూడా జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నుండి ఆ భూములలో నిషేదాజ్ఞలు జారీ అయినప్పటికి అక్రమణదారులుఎలాంటి ఎదురు బెదురు లేకుండా తమ పని తాము చేసుకొని పోతున్నా ఈ భూ భకాసురల నుండి భూమిన కాపాడకలిగితే ఎంతో మంది పేదవారికి జీవనభృతి కల్పించిన వారమవుతామని పలువురు ప్రజా నాయకులు తెలిపారు.నిసేధాజ్ఞలు జారీ వున్న ఆ భూములలో వారు చేస్తున్న కార్యక్రమాల మీద గ్రామస్తులు ఫిర్యాదు చేయగా విఆర్‌ఓవెంకటరమణ,ఎఎస్ఐ శ్రీనివాసలు తమ సిబ్బందితో కలసి వారిని అడ్డుకోవడం జరిగింది. అసైన్డ్ భూములకు సంబందించి ప్రస్తుతం ధరఖాస్తు దారులుగా వున్న వారు పొంతన లేని సమాధానలు చెపుతున్నా రెవెన్యూ అధికారులు తగినచర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కలుగజేసుకోని ఉదయగిరి మండలంలోని పలుపంచాయితీలలో వున్న ప్రభుత్వ భూమలపై విచారణ నిర్వహిస్తే మరిన్ని భూ అక్రమణలు వెలుగులోకి వస్తాయని వందల ఎకరాల ప్రభుత్వ భూమి పేద ప్రజలకు అందుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గోవర్ధన్ రెడ్డిపై ఫిర్యాదు.. చర్యలు ఎక్కడ

### సోమిరెడ్డిపై ఫిర్యాదుతో కేసు నమోదా..?
### ఇదేనా ప్రజాస్వామ్యం అంటే
### వైసిపికితొత్తులుగా మారిన అధికారులు ..బీద రవిచంద్ర ధ్వజం



**నెల్లూరు, మే 28, ప్రభాతవార్త – వైద్యం** వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై టిడిపి నాయకులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని అనేకమార్లు టిడిపి నేతలు పోలీసులకు, అధికారులకు ఫిర్యాదుచేసిన ఆయనపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ధ్వజమెత్తాడు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీద రవిచంద్ర, జిల్లా అధ్య క్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌లు పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ కాకాని ఆధ్వర్యంలో అనేక సార్లు ఆయన రౌడీ మూకలు నాయకులు తెలుగుదేశం కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించా రు. పలుమార్లు కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎస్పీలు కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అయితే సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం అతి పేదలైన ఓ కుటుంబానికి మానవతా దృక్ప థంతో చెప్పులు కొనేందుకు వారికి డబ్బులు ఇవ్వ గా అవి ఎన్నికలకు డబ్బులు పంచినట్లు సోమిరెడ్డి పై కాకాని ఆరోపించడం ఆయన నీచమైన ఆలో చనకి అద్దం పడుతుందన్నారు. ఈ విషయమై కాకాని గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి పై కోర్టుకు వెళ్తామ నడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమిరెడ్డి పై కేసు నమోదు చేయడం అతి దారుణం అన్నారు. కాకాణి పై ఎన్నో ఫిర్యాదులు చేసిన స్పందించిన అధికారులు గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి పై ఫిర్యాదు చేసిన మరుక్షణమే ఆయనపై కేసు నమోదు చేయటం అనైతికమన్నారు. గోవర్ధన్ రెడ్డి మంత్రి అయిన తరువాత జిల్లాలో ఇసుక మాఫియా మైనింగ్ మాఫియా గ్రావెల్ మాఫియాతో ఎంతో మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఆయనపై ఎన్నోసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్లేదు అన్నారు. గోవర్ధన్ రెడ్డి బెంగళూరులో రేవ్ పార్టీ నిర్వహించిందని రుజువులతో సహా అధికారులకు ఫిర్యాదు చేసిన ఆయనపై చర్యలు తీసుకోలేదని, దీంతోనే అధికారులు వైసిపికి తొత్తులుగా మారిపోయారని అనడంతో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. కౌంటింగ్ పై కాకాని గోవర్ధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చే యడం సంతోషమేనన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలు చేయడం మానేసి వారికి బానిసలుగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగస్తులు వైసిపి నాయకులతో మాట్లాడి నిర్ణయాలు తీసుకునే పరిస్థితుల్లో ఉన్నారంటే రాష్ట్రం ఎలాంటి దౌర్భాగ్య స్థితిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. పలుమార్లు కలెక్టర్, ఎస్పీకి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఓట్ల కోసం నగదు పంపిణీని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా కేసులు ఎందుకు పెట్టలేదని వారు ప్రశ్నించారు. ఏప్రిల్ 12న ఎన్నికల కోసం గిరిజన కాలనీలో చిన్నారులకు సోమిరెడ్డి ఆర్థిక సాయం చేశారన్నారు. ఆ ఫిర్యాదుని పరిశీలించి ఎందుకు మూసేసారని ప్రశ్నించారు. మంత్రిపై చర్యలకు సిద్ధపడకుండా కొత్తపరథాకు తెరలేపారని విమర్శించారు. అధికారులపై మంత్రి బెదిరింపులకు దిగాడని,పొదలకూరు మండలంలో ఎన్నికల సందర్భంగా బెదిరింపులు, వరిగొండలో నగదు పంపిణీ పైమంత్రి పైకేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలింగ్ తర్వాత వైసిపి ధోరణిమారిందని, వ్యవస్థలను నియంత్రిస్తూ టిడిపి కార్య కర్తల పై వీరంగం చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేద ఎస్టీ కుటుంబానికి ఎలెక్షన్ కోడ్ కంటే ముందుమా నవతా దృక్పథంతో సాయం చేయడం పై కేసులు పెట్టడం సరికాదని హితవు పలికారు. వైసిపి వారి స్వభావం ఇకనైనా మారాలని, ప్రజలు వైసిపి నాయకులు తీరును వ్యతిరేకిస్తున్నారని, ప్రజాస్వామ్యం అంటే వైసిపికి ఎగతాళిగా మారిం దని అసహనాన్ని వ్యక్తం చేశారు. అవినీతిపై టిడి పి ప్రభుత్వం ఆరా తీసి ప్రతి ఒక్కరిపై తీసు కుం టామని వారుహెచ్చరించారు.సజావుగా కౌంటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.పోస్టల్ బ్యాలెట్‌కు మరింత భద్రత కల్పించాలనివిజ్ఞప్తి చేశారు.

## అక్రమ తవ్వకాలకు కేరాఫ్‌గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**సైదాపురం, మే28, ప్రభాతవార్త** మండలంలో అక్రమంగా ప్రభుత్వ పట్టా భూముల్లో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న మాఫియాకి మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేరాఫ్‌గా మారింది. అక్రమ తెల్లరాయి మాఫియా మండల కేంద్రమైన సైదాపురంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి ప్రాథమిక ఆరోగ్య

### - ఆరోగ్య కేంద్రంలోనే వాహనాల నిలుపుదల

కేంద్రం ప్రాంగణంలో వారికి సంబంధించిన జేసీబీలు, ఇటాచీలు, క్రేన్‌లకు పార్కింగ్‌గా చేసుకుని రాత్రి 11గంటల పైన ప్రభుత్వ భూములు, కొండలను ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతంలో కూడా వదలకుండా అక్రమమైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ మాఫియాను అడ్డుకునే వారు కాని, అడిగే వారు కాని లేకపోవడంతో ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా మైనింగ్ అధికారులు కనీసం పట్టించుకునే పాపాన పోవడంతో మాఫియా సిండికేట్‌గా ఏర్పడిమరి తవ్వకాలు సాగిస్తున్నారు. ఒక పక్క ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా లెక్కచేయకుండా వారు వ్యవహరిస్తున్నారు. ఈ తవ్వకాల వ్యవహారం మైనింగ్ అధికారులకు తెలిసినా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ పలు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో సాయంత్రం అయితే మైనింగ్ మాఫియా అక్కడే మందు, విందు సాగిస్తూ ఉన్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం ఈ ప్రాంతంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలును క్రేన్ ఆపరేటర్ నిర్లక్ష్యంగా నడుపుతూ ఆ వృద్ధురాలిని ఢీకొనడంతో వెంటనే ఆమె ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన కూడా నెలకొంది. అక్రమ తవ్వకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సాయంత్రం అయితే ఆ ప్రాంతంలోకి వెళ్లాలంటే మహిళలు భయపడే పరిస్థితి నెలకొందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

